## మర్పల్లిలో ఆగనున్న తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు

మర్పల్లి, జనవరి 21 : మర్పల్లి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో తిరుపతి, పూర్ణ ఎక్స్‌ప్రెస్ రైలును ఆపేందుకు రైల్వే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సాధన సమితి మండలాధ్యక్షుడు కొమారి వెంకటేశం తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇప్పటికే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ స్టాప్ ఏర్పాటు చేశారని, ఇప్పుడు తిరుపతి, పూర్ణ ఎక్స్‌ప్రెస్ రైలును నిలుపుదల చేస్తున్నందుకు రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మర్పల్లి నుంచి పూర్ణకు ఈ నెల 29న ఉదయం 05.19–05.20 గంటలకు, మర్పల్లి నుంచి తిరుపతికి 30న సాయంత్రం 17.41–17.42 గంటలకు రైలు బయలు దేరుతుందని, వారంలో రెండు సార్లు వెళుతుందని ప్రయాణికులు వినియోగించుకోవాలని వెంకటేశం కోరారు.

## గురుకులంలో ప్రవేశ దరఖాస్తు గడువు పొడిగింపు

ధారూరు, జనవరి 21 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 2024–25 విద్యా సంవత్సరానికి గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశ దరఖాస్తు గడువును ఈ నెల 23వరకు పొడిగించినట్లు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రాంతీయ సమన్వయ అధికారి శారదావెంకటేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువు తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 11న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కరాటేలో విద్యార్థిని ప్రతిభ



కందుకూరు, జనవరి 21: కోయంబత్తూరులో జరిగిన సౌత్ జోన్ ఖేలో ఇండియా ఉమెన్స్ వుషు జూనియర్ కరాటే లీగ్ పోటీల్లో సార్లరావులపల్లి తండాకు చెందిన గిరిజన విద్యార్థిని, సర్పంచ్ రజిత ప్రవీణ్ నాయక్‌ల కూతురు భువన 3వ స్థానాన్ని దక్కించుకొని పతకం సాధించింది. కోచ్ సతీశ్ కుమార్ ఆ విద్యార్థిని అభినందించారు.

## వ్యర్థాల తొలగింపు

సైదాబాద్, జనవరి 21: సింగరేణికాలనీ వాంబే క్వార్టర్స్‌లోని ఖాళీ ప్రదేశంలోని వ్యర్థాలను ఆదివారం ద సేఫ్ ఫౌండేషన్, ఐ లోకల్ దళిత ఉమెన్స్ కలెక్టివ్ సంయుక్త ఆధ్వర్యంలో తొలగించారు. ఖాళీ ప్రదేశ స్థలాన్ని చిన్నారులకు క్రీడా మైదానంగా మార్చాలని, ఇందుకు స్థానిక ప్రజలందరూ సహకరించాలని ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత, సీసీఐ సైదాబాద్ మండల కార్యదర్శి షేక్ మహమూద్‌లు కోరారు.

# ఓటరు నమోదుకు స్పందన భేష్

◆ వికారాబాద్ ఆర్డీవో విజయకుమారి ◆ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాలలో ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న వికారాబాద్ ఆర్డీవో విజయకుమారి

కులకచర్ల జనవరి 21: ప్రత్యేక ఓటరు నమోదుకు విశేష స్పందన వచ్చిందని వికారాబాద్ ఆర్డీవో విజయకుమారి తెలిపారు. మండల కేంద్రంలో ఓటర్ల ప్రత్యేక నమోదు ప్రక్రియను ఆదివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..18 ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరూ కూడా ఓటు హక్కు లేదని ఫిర్యాదు రావద్దన్నారు. కార్యక్రమంలో కులకచర్ల తహసీల్దార్ మురళీధర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ఐ ఖాజ, బీఎల్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే చౌడాపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రభు పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

**బొంరాస్‌పేట:** జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్ కోరారు. ఆదివారం మండలంలోని బొంరాస్ పేట, కొత్తూరు, రేగడిమైలారం, ఎనికేపల్లి గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చనిపో యిన వారి పేర్లు, వలస వెళ్లిన పేర్లు, డబుల్ వచ్చిన పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలని బీఎల్‌వోలను ఆదేశించారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రా ల్లో శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమో దు శిబిరాలను నిర్వహించి అర్హుల నుంచి ఓటు హక్కు కోసం దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రవిచారి పాల్గొన్నారు



మర్పల్లి: కొత్లాపూర్‌లో ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ గణేశ్

**మర్పల్లి:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని తహసీల్దార్ గణేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని సిరిపురం, కొత్లాపూర్, మర్పల్లి తదితర గ్రామాల్లో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఎల్‌వోలు గ్రామస్తులు పాల్గొన్నారు.



ధారూరు, జనవరి 21 : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న మహా జప యజ్ఞ కార్యక్రమంలో ఆదివారం వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ సునీతామహేందర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



రామలింగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి.

తాండూరు రూరల్, జనవరి 21 : తాండూరు మండలం, జినుగుర్తి సర్పంచ్ పి.రత్నమ్మ, మండల రైతు బంధు సమితీ కన్వీనర్ రామలింగారెడ్డి కుటుంబాన్ని తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. సర్పంచ్ రత్నమ్మ భర్త, రామలింగారెడ్డి తండ్రి ఏసు రెడ్డి ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే వారికి కుటుంబానికి ధైర్యం చెప్పి, పార్టీతోపాటు తాను అండగా ఉంటానన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉమాశంకర్, నర్సింహులు, సంకిరెడ్డిపల్లి సర్పంచ్ అమృత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఊరూరా..శ్రీరామ నామస్మరణ





కులకచర్ల : చెర్ల హనుమాన్ ఆలయ ఆవరణ శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు, చెల్లాపూర్‌లో అక్షింతలను పంపిణీ చేస్తున్న హిందూ ఉత్సవ సమితి సభ్యులు

బొంరాస్‌పేట, జనవరి 21 :అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతి ష్ఠాపన, నూతనంగా నిర్మించిన రామాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించడానికి బొంరాస్‌పేటలో ప్రతిష్ఠాపన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. భక్త సమాజం ఆవరణలో భక్తులు కూర్చోవడానికి టెంట్లు ఏర్పాటు చేసి ఉత్సవాన్ని చూసేందుకు ఎల్ఈడీ టీవీలను ఏర్పాటు చేశారు. ప్రతిష్ఠాపన ఉత్సవాల రోజే గ్రామంలో శ్రీరామ మందిరం నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు. అనంతరం అన్నదానం చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కాషాయ జెండాలతో అలంకరించారు. ఉత్సవాలను తిలకించడానికి, రామ మందిరం నిర్మాణ భూమి పూజకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులు కోరారు.

### ఆలయాలు, ఇండ్లను శుభ్రం చేయాలి

**కులకచర్ల:** అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా అన్ని దేవాలయాలు, ఇండ్లను పరిశుభ్రం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు అన్నారు. స్వచ్ఛతీర్థ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కులకచర్ల మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి, శివాలయాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామ్ లల్లా ఆశీర్వాదాలు పొందేందు కు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలని సూచించారు. అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరుగుతున్న సమయంలో ప్రతి ఒక్కరూ ఇండ్లల్లో పూజలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ కులకచర్ల మండల అధ్యక్షుడు మహిపాల్, నాయకుల్లు ఆంజనేయులు, మైపాల్, శ్రీనివాస్, వెంకటేశ్, వెంకట్‌రాములు, పల్లె వెంకట్‌రాములు, కర్ణయ్య, వెంకటయ్య, చెన్నయ్య, రాములు, ఆంజనేయులు, నీరటి ఆంజనేయులు, గుడిసె అంజయ్య పాల్గొన్నారు.

### శ్రీరాముడి అక్షింతలు ఇంటింటికీ అందజేత

మండల పరిధిలోని చెల్లాపూర్‌లో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. సోమవారం అయోధ్యలో నిర్వహించే రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా గ్రామాల్లో శ్రీరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షింతలు తలపై వేసుకొని శ్రీరాముని ఆశీర్వాదాలు పొందాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నేడు పుట్టపహాడ్‌లో శ్రీరామయజ్ఞం

కులకచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్‌లో అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శ్రీరామమజ్ఞం, శ్రీరామ పట్టాభిషేకం నిర్వహిస్తున్నట్లు పుట్టపహాడ్ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### నేడు శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాలు

**దోమ:** అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం హనుమాన్ మందిరంలో నిర్వహించే ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. హనుమాన్ మందిరంలో నిర్వహించే ఉత్సవాల కోసం కాషాయ తోరణాలు, శ్రీరాముడి ప్రతిమలతో ఉన్న జెండాలను రామభక్తులతో కలిసి సర్పంచ్ ఆదివారం గుడి ఆవరణలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రామభక్తులు పాల్గొన్నారు.

### నవాబుపేట మండలంలో..

**నవాబుపేట:** అయోధ్యలో సోమవారం నిర్వహించే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు గ్రామాల్లోని ఆలయాలను శుభ్రం చేస్తూ ఏర్పాట్లు చేస్తున్నారు. వాల్ పోస్టర్లను సామాన్యులకు అర్థమయ్యేలా తయారు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అక్షింతల కార్యక్రమాన్ని విజయవంతం చేసి హిందూ సంప్రదాయాన్ని చాటి చెప్పాలని సంబంధిత సంఘాలు ప్రచారం చేస్తున్నాయి. ప్రహరీలపై జై శ్రీరాం అంటూ రామనామాన్ని చాలే అక్షరమాలను రాయించి ప్రచారం చేస్తున్నారు.

## క్రికెట్ పోటీల విజేత బొట్లవానితండా



విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న దేశ్యానాయక్

బొంరాస్‌పేట, జనవరి 21 : మండలంలోని బొట్లవానితండాలో పది రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. పోటీల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ పోటీల్లో బొట్లవానితండా జట్టు దేవులా నాయక్‌తండా జట్టుపై విజయం సాధించింది. విజేత జట్టుకు మాజీ వైస్ ఎంపీపీ దేశ్యానాయక్ రూ.22,202, దేవులానాయక్‌తండా జట్టుకు రూ.11,111 నగదుతో పాటు ట్రోఫీని బహుమతిగా అందజేశారు. విజేత జట్టు సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో బొట్లవాని తండా సర్పంచ్ మేఘ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, పార్టీ నాయకులు రాంచంద్రారెడ్డి, రాజేశ్‌రెడ్డి, నర్సింహులు నాయుడు పాల్గొన్నారు.

### వికసిత్ భారత్‌పై గ్రామస్తులకు అవగాహన

కులకచర్ల, జనవరి 21: వికసిత్ భారత్‌లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మండల పరిధిలోని చెల్లాపూర్‌లో గ్రామస్తులకు కార్యక్రమ నిర్వాహకులు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలకు ఉచితంగా ఉజ్వల గ్యాస్, ఉచిత రేషన్ బియ్యం, ముద్రలోన్స్, ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి, ప్రధాన మంత్రి సురక్షయోజన స్కీమ్‌లు తదితర వాటిపై అవగాహన కల్పించారు.












# చకచకా పంచాయతీ భవనాల నిర్మాణాలు

■ నేడు అన్నోజిగూడలో ప్రారంభించనున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, జనవరి 21 : పరిపాలన సౌలభ్యం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం 500జనాభా ఉన్న గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. అందులో భాగంగా కందుకూరు మండలంలో 23గ్రామ పంచాయతీలు ఉండగా.. నూతనంగా 12 పంచాయతీలు ఏర్పాటు చేయడంతో మొత్తం 35 గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. దీంతో శిథిలావస్థలో ఉన్న 12 గ్రామ పంచాయతీ భవనాలు గుర్తించి.. ఒక్కో భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కృషితో రూ.20లక్షల చొప్పున నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటికే సరస్వతిగూడ, సార్లరావులపల్లి తదితర గ్రామాల్లో పంచాయతీ భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మరికొన్ని గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి. అన్నోజిగూడలో పూర్తయిన పంచాయతీ భవనాన్ని నేడు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభిస్తారని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, సర్పంచ్ కాకి ఇందిరమ్మ దశరథ తెలిపారు.




నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం

## బీటీ రోడ్డును వెడల్పు చేయాలి



రోడ్డును పరిశీలిస్తున్న బొంరెడ్డిపల్లి గ్రామస్తులు

కులకచర్ల, జనవరి 21 : బొంరెడ్డిపల్లికి వేస్తున్న బీటీ రోడ్డును వెడల్పుగా చేయాలని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామానికి వెళ్లేందుకు ప్రభుత్వం ద్వారా మంజూరైన బీటీ రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగించి ఇరుగ్గా కాకుండా వెడల్పుగా చేయాలన్నారు. గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, మంజూరైన రోడ్డుకు కూడా కంకర వేశారని, రోడ్డు వెడల్పుగా ఉండేలా చూడాలని కాంట్రాక్టర్‌కు తెలియజేశామని గ్రామస్తులు తెలిపారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

**EDUCATION**

★ Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# పనుల్లో జాప్యం ఎందుకు..!

మాజీ విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మీర్‌పేట కార్పొరేషన్ నూతన భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జనవరి 21: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతోందని మాజీ విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సంబంధిత కాంట్రాక్టర్లను ప్రశ్నించారు. ఆదివారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిథిలానగర్‌లో నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రూ.2కోట్లతో చేపట్టిన నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తి కావాలని.. నూతన హంగులతో భవన నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకు రావలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య బీరప్ప, మీర్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి ఉన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు వినియోగించుకోవాలి




కందుకూరులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మహేంద్ర కుమార్‌రెడ్డి

కందుకూరు, జనవరి 21 : లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ గంగాపురం చెన్నకిషన్‌రెడ్డి, వైస్ గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో కందుకూరు, ఆమనగల్లు లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ దామోదర్‌రెడ్డి తండ్రి వీరారెడ్డి జ్ఞాపకార్థంగా అన్నదానం నిర్వహించడం పట్ల ఆయనకు అభినందనలు తెలిపారు. కందుకూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్తా, సురుసాని సుధాకర్‌రెడ్డి, ఆమనగల్లు కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, జూలూరి రమేశ్, బిచ్చానాయక్, వెంకటేశ్, రాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.


